# శాడిస్ట్

**యస్. హరిప్రియ**

''అమ్మగారూ అమ్మగారూ'' అంటూ శక్తి కొలదీ తలుపులు బాదుతూఅరుస్తున్న పనిమనిషి రత్తి కేకలకి కలత నిద్రలో ఉన్న నేను ఉలికి పాటుగా లేచివెళ్లి తలుపు తీశాను.

రత్తి జుట్టంతా చిందర వందరగా బలవంతంగా పట్టిపీకినట్లు ఉంది. కళ్లు ఎర్రగా కెంపుల్లా, ముఖమంతా కందిపోయి జిడ్డుకారుతూంది. రవిక బలవంతాన మీదపడి చింపివేసినట్లు అక్కడక్కడా పీలికలై ఉంది. చీర అస్తవ్యస్తంగా వుండి చూడగానే పెనుగులాడి తప్పించుకు వచ్చినట్లు స్పష్టమౌతూ ఉంది.

తలుపులు తీసీ తియ్యగానే నన్ను నెట్టుకుంటూ లోపలికి ప్రవేశించింది. దాని భర్త కోటిగాడు చేతిలో మద్దు కత్తితో రుద్రమూర్తిలా పరుగెడుతూ వచ్చి నన్ను చూడగానే వరండాలోనే ఆగిపోయాడు. ఇద్దరినీ తేరిపార చూస్తున్న నన్ను చాటు చేసుకుని ఒదిగి నిలబడింది రత్తి.

''దండాలమ్మా'' కత్తిని మోచేతుల్లో బంధించి వంగిగా అంటూ చేతులు జోడించాడు.

వాడి కళ్లు చింతనిప్పుల్లా తాగివచ్చాడని చెప్పకనే చెప్తున్నాయి. తప్ప తాగివచ్చి దాన్ని చితక బాదాడన్నమాట వాడివైపు ఒక్కక్షణం తీవ్రంగా చూచాను. ఎంత తాగినా మనిషిని గుర్తించే స్పృహ వాడికి ఉన్నట్లుంది.

''దాన్నొదలండమ్మా! ఇయ్యాల దాన్ని నరికి ముక్కలు సేత్తేగాని నేను మడిసిని గాను.'' రొప్పుతూ గర్జిస్తున్నాడు కోటిగాడు. వాడి ఆవేశం చూస్తుంటే ఏం చేస్తాడోనని భయమేసింది.

''నేను కనుక్కుంటాను. నువ్వెళ్లు''.

యజమానిగా నా మీదున్న గౌరవంతోనో, భయంవల్లనో తెలియదుగాని మారు మాట్లాడకుండా వెళ్లాడు. తలుపు గడిపెట్టాను. భీత హరిణలా ఒణికిపోతున్న రత్తిని చెయ్యిపట్టుకుని లోపలికి తీసికెళ్లి చల్లని నీళ్లతో ముఖం కడిగించి ఒక గ్లాసు తాగించి దాని ఆందోళన తగ్గేవరకూ మాట్లాడించకూడదన్న ఉద్దేశ్యంతో చాపమీద పడుకోబెట్టాను. అలసటగా కళ్లు వాల్చింది.

మావారి ఉద్యోగరీత్యా ఈవూరు వచ్చి కాపురం పెట్టి ఆరు నెలలౌతూంది. అప్పటి నుండీ రత్తే ఇంట్లో పనిచేస్తూంది. ఉదయం నిద్రలేచి ఐదారు ఇళ్లలో పాచిపని చేసి మిగిలిన అన్నం కూరలు పట్టుకెళ్లి కాలం గడుపుతుంది.

కోటిగాడు రిక్షాతొక్కి సాయంత్రానికి ఇరవై రూపాయలన్నా కళ్ల చూస్తాడట. కాని రత్తి చేతికి ఇచ్చేది ఒకటీ రెండూనట. మిగతావి వాడి తాగుడుకి చాలవట. ఆ ఇచ్చిన ఒకటీ రెండూ కూడా బేరాలు లేనిరోజున గొంతు ఎండిపోతూందని దాన్ని కొట్టి బలవంతాన లాక్కుంటాడట. ''లేకపోతే నాకు పాచిపని చేసుకునే ఖర్మ ఎందుకమ్మా. ఆడి సంపాదన సరిగ్గా ఇస్తే కమ్మగా బతుకుతాను'' అప్పుడపుడూ వాపోతుంటుంది రత్తి.

దాని బాధ విన్నప్పుడల్లా గుండెకు సమ్మెటపోటు తగిలినట్లు విలవిల్లాడేదాన్ని.

అనాదిగా స్త్రీ మగవాడి దౌర్జన్యానికి బలౌతూనే ఉంది. అది కేవలం ప్రకృతి సహజమైన మానసిక బలహీనత, శరీర నిర్మాణతలో మార్పే కావచ్చు. అందుకే ఆడది అనగానే లోకువ, చులకన భావం ప్రతి మగవాడి అంతరంగంలో జీర్ణించుకుపోయిన భావాలు. ఆ భావం తుడిచి వెయ్యాలనీ, సర్వ సమాన హక్కులు సంపాదించాలని విద్యా విజ్ఞానాల్లో, ఉద్యోగ నిర్వహణలో, ధైర్య సాహసాల్లో పురుషుణ్ని అధిగమించి సర్వ విధాలా పోరాడుతూనే ఉంది. ఓడిపోతూనే ఉంది. దీనికి కారణం, ఏమిటో బాధ్యులు ఎవరో ఆ భగవంతుడికే తెలియాలి.

'విధి' అనేది ఒక్కొక్క మనిషి జీవితంలో ఒక్కొక్క రకంగా విన్యాసం చేస్తుంది.

ఉదాహరణకి నా విషయంలో మాధవ్ సామాన్య జీవితానికి, సామాన్య వ్యక్తిత్వానికి అందుబాటులోలేని అర్థం కాని ఉన్నతాధికారైన అపురూపమైన వ్యక్తి.

సిరిసంపదల్లో కుబేరుడు. అందచందాల్లో మన్మధుడు. అలవాట్లలో అపరనాగరికుడు.

మరి నాకేం తక్కువ? ఇతరుల దృష్టిలో నాది మహారాణిలాంటి జీవితమే.

సంఘంలో నా అంత అదృష్టవంతురాలు ఇంకొకరు లేరు. ఇది పచ్చినిజం సిరిసంపదలు, అందం, చదువు, హోదా పుష్కలంగా ఉన్న భర్త, ఒంటరి కాపురం, పెద్ద ప్యాలెస్ లాంటి ఆధునికమైన భవంతి కారు, నౌకర్లు, ఓహ్ నిజంగా నా అంత అదృష్టవంతులెవరుంటారు? కాని...కాని... అన్ని హంగులూ పుష్కలంగా సమకూర్చిన భగవంతుడు నాకు కావలసింది, నేను కోరుకున్నది, అతని కుండవలసినది, మమతానురాగాలు పండించవలసిన 'మనస్సు' పొదగటం మరచి పోయాడేమో?

అతనికి మనసనేది ఉందేమో నాకు తెలియదు. ఉన్నా అది పరిమళంలేని కాగితం పువ్వు. చలనంలేని కఠిన శిల. వ్యవహార విధానాల్లో మా ఇద్దరికీ పొత్తూ, పోలికా లేదు. అతని దృష్టిలో భార్య ఒక మరబొమ్మ, తన ఆధీనంలో ఉండి అతను చెప్పినట్లు అక్షరం పొల్లుపోకుండా మీట నొక్కినట్టు ప్రవర్తించాలి. ప్రాణం వున్న మనిషిగా నా మనసు చెప్పినట్టు ఒక్క అడుగు కూడా కదపటానికి వీల్లేదు. అతను అనుకున్నప్పుడే అవసరాలకు ఉపయోగపడాలి. నా మనసు సజీవమైనదనీ దానికి వివరించే శక్తి ఉంటుందనీ ఆలోచన కూడా రాదు.

ఎప్పుడైనా నా మనసుకి ఏవగింపు కలిగి అతను చెప్పిన దానికి తిరస్కరిస్తే జీవితంలో మరచిపోలేని గుండెల్లో శిలాక్షరాలై నాటుకునేలా దారుణమైన మాటల్తో, అమానుష ప్రవర్తనతో తనువునూ, మనసునూ కూడా ఘాతుకంగా హింసిస్తాడు.

ఈ విషయంలో రత్తి చాలా అదృష్టవంతురాలు. తాగిన మైకంలో శరీరం నిండా గాయాలు చేస్తే తప్పించుకుని ఎక్కడికో ఒకచోటికి పారిపోతుంది. దాని గురించి విమర్శలూ, వెటకారాలూ ఉండవు. ఎవరూ పట్టించుకోరు.

నేను అలా గడపదాటానంటే మళ్లీ గడప తొక్కే యోగం ఉండదు. ఇరుగు పొరుగు వెటకారాలు, విమర్శలతో గుండె తూట్లు పడుతుంది.

జీవితమంటే నాకు కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలు, ఆశయాలు ఉండేవి. సిరి సంపదల్లో మునిగి తేలాలని, ఆడంబర జీవితం గడపాలని నేను కోరుకోలేదు. దాంపత్య జీవితవనంలో భార్యాభర్తలు పరస్పర అవగాహన కలిగి ఉండి అప్యాయతానురాగాలు పండించుకుని, సుగంధ పరిమళాలు వెదజల్లే మధురానుభూతుల ప్రేమ పుష్పాలు విరబూయించాలని నా మనోవాంఛ.

నా అభిప్రాయాలు, ఆశయాలు ఈ విధంగా పరిణమించాయి.

రత్తికి మెలకువ వచ్చినట్లుంది. వంటి బాధతో మూలుగుతూ లేవటానికి ప్రయత్నిస్తూంది. నాకు మనసంతా కలచివేసినట్లయింది. మగజాతిమీదే అసహ్యం పుట్టింది. ఒక్కొక్క మగవాడు ఒక్కొరకమైన శాడిస్ట్.

''రత్తీ లేవకు'' వారించాను. నా కళ్లు పొంగుకొచ్చి జలసముద్రాలయ్యాయి.

''నేను లేకుండా మా మావ కూడు ముట్టడమ్మగారూ''.


రత్తి మాటలు వింటూనే ప్రాన్పడిపోయాను. నా

**కనీసం వాడికి బుద్ధివచ్చి దాని కాళ్ళమీద పడేవరకూ నా దగ్గరే వుంచుదామని నేను ఆలోచిస్తున్న ప్రయత్నాన్ని పటాపంచలు చేసింది. అది నేను ఆచరించలేని పని అయినా దాని విషయంలో రూపు దాలుస్తుందని ఆశించాను.**

మనసు స్తంభించింది. నాగొంతులో ఏదో అడ్డుపడ్డట్లు చలనరహితనై నోరు తెరుచుకుని దాన్నే చూస్తూండిపోయాను. లేని ఓపిక తెచ్చుకుని లేస్తూ చీర సరిచేసుకుంటూంది. జుట్టు ముడిపెట్టింది.

"రత్తి ఏమిటే నువ్వనేది? ఒళ్లంతా రక్తంకారేట్టు మాంసం ముద్ద చేసిన వాణ్ని నేను లేకుండా కూడు ముట్టదు అని జాలి తలుస్తున్నావా?" చాలాసేపటికి తేరుకుని అన్నాను గొంతు పెగల్చుకుని.

"తాగినప్పుడే అట్టా చేత్తాడమ్మగారూ నిషాదిగిం



తరువాత ఆడంత మంచోడులేడు. ఆడు కొట్టిన దెబ్బలన్నిటికీ ఆడే మందురాసి మాన్పుతాడు. నేనీడ దాక్కున్నానుగాని ఆడి పేణాలన్నీ నామీదనే ఉంటాయి. అదీ మీ ఇంట్లోగామట్టే ఇంతసేపు ఊరుకున్నాడు గాని మావోళ్ల ఇంట్లో ఐతే యెంటనే యెత్తికెళ్లేవోడు." దానిమాటల్లో మురిపెం, మనసులో ఉల్లాసం, కళ్లలో కాంతికి నిజంగా నేను తట్టుకోలేకపోయాను.

కనీసం వాడికి బుద్ధివచ్చి దాని కాళ్లమీద పడేవరకూ నా దగ్గరే ఉంచుదామని నేను ఆలోచిస్తున్న ప్రయత్నాన్ని పటాపంచలు చేసింది. అది నేను ఆచరించలేని పని ఐనా దాని విషయంలో రూపు దాలుస్తుందని ఆశించాను. ఇంతటి క్షమ, సంస్కారం ఏ రక్తంలో ఉంది? ఆడదాని బలహీనత అదేనని గ్రహించిన మగవాడి అహంకారం దెబ్బ తీస్తూందా?

ఈ సంఘటన దాని జీవితంలోసర్వసాధారణ దినచర్యగా తేలికగా చెప్తూంది.

"చుట్టుపక్కల వాళ్లకి చులకనగా ఉంటుంది. ఈ ఒక్కరోజైనా ఉండవెళ్లు"

"మా బోటి కాపురాల్లో రోజూ జరిగేదేనమ్మగారూ. మొగుడూ పెళ్లాల గొడవలు ఎవరూ పట్టించుకోరు." *

# ఆంధ్రభూమి — గాంధి టెక్స్ కాటన్ శారీస్
## రెండవ వారం ఫలితాలు



ఈ పోటీలో మొదటివారం కంటె రెండవవారం కూపన్‌లు ఎక్కువ వచ్చాయి. గృహిణి శ్రీమతి రజని, పాఠకురాలు జి. నాగరత్న ఈసారి కూపన్‌లను పరిశీలించి బహుమతులు నిర్ణయించారు.

బహుమతికి అర్హమైన ఆల్ కరెక్ట్ కూపన్‌లు 11 వచ్చాయి. అందులో మంచి క్యాప్షన్ ఇచ్చిన 10 మందిని విజేతలుగా నిర్ణయించారు.

రెండవవారం విజేతలు

1. ఎస్. కరుణకుమారి (గుంటూరు), 2. పి. రేణుక (మహబూబ్‌నగర్), 3. ఎస్. అష్మత్ జహా (కడప), 4. ప్రేమా శామ్యూల్ జాన్ (సికింద్రాబాద్), 5. వడ్లమాని అనసూయ (గజపతినగరం), 6. ఎ. నాగలక్ష్మి (విజయవాడ), 7. ఎస్. అనిత (సెకండ్‌బజార్), 8. బి. జయలక్ష్మి (గుంటూరు), 9. ఎస్.ఎస్. మణి (రామచంద్రపురం), 10. ఆర్. శైలజారాణి (జెమిస్తాన్‌పుర్)

గాంధి టెక్స్ రెండవ వారం సొల్యూషన్: 1. మట్టెలు, 2. తాగుబోతులు, 3. వాణ్యత, 4. ఇతర్ల గురించి, 5. కీర్తి, 6. కాటన్ చీరలు, 7. అందమైనది, 8. బాగు చేసుకోవాలి, 9. పిల్లలు, 10. బట్టలమీద
విజేతలందరికీ గాంధి టెక్స్ కాటన్ శారీస్ పంపించాము.

మూడవ వారం ఫలితాలు వచ్చే వారం

ఎడిటర్

ఫొటో : మధు ఫొటో స్టూడియో

పకపక నవ్వుతూ అన్నది.

రత్తి సింహద్వారం వైపు అడుగులు వేస్తాంది. దాని మీద ఒకింత కోపంతో నేనే ముందు వెళ్లి తలుపు తీశాను.

ఎదురుగా తలవంచుకుని దోషిలా నిలబడిన కోటిగాడు ప్రత్యక్షమయ్యాడు. తాగిన నిషా దిగిపోయినట్లుంది. రెండు చేతులెత్తి దణ్ణం పెట్టాడు. ముందుకు వచ్చిన రత్తిని పొదివి పట్టుకుని వెనక్కి తిరిగాడు

దాన్ని ఇంటికి తీసికెళ్లి లాలించి చేసిన గాయాలకి ఉపశమనం కలిగిస్తాడు. వాడు చేసే ఉపచారాలకి ఆ గాయాలు తియ్యని బాధగా ఉంటాయి కాబోలు. దానికి మనస్ఫూర్తిగా సపర్యలు చేసి స్వర్గసుఖాల్ని అందిస్తాడు. ఆ మానసికానందంలో కొట్టిన దెబ్బలూ, తాగుడికి తగలేసిన డబ్బులూ అన్నీ మరచి వాడి పరిష్వంగంలో కొత్త పెళ్లికూతురులా ఒదిగిపోతుంది. అవధులులేని స్వర్గసుఖాలలో నిన్నటి గతంగాని రేపటి భవిష్యత్తుగాని ఆ నిష్కల్మష హృదయాలకి గుర్తురావు. ఆనంద డోలికల్లో తూగాడే వారి మానసికానందానికి హంసతూలికా తల్పాలు, సుగంధ పరిమళాలు, పట్టు పీతాంబరాలు అక్కర్లేదు. ద్వేషంలో నుండి పుట్టే ప్రేమ, క్రోధంలో నుండి పుట్టే లాలన, విరహంలో నుండి పుట్టే ఆత్రుత, ఆ తరువాత సంభవించే కలయిక ఎంత మధురమైనవో ఊహించుకుంటే మనసంతా హాయిగా...వల్లగా..మరునాడు తియ్యని అనుభూతుల్ని నెమరువేసుకుంటూ వికసిత వదనయై శోభనం పెళ్లికూతురులా దర్శనమిస్తుంది రత్తి.

తప్పతాగినమైకంలో ఒళ్లు తెలియక శరీరాన్ని గాయపరిచే కోటిగాడికన్నా మాటలు చేతలతో అనుక్షణం మనసును గాయపరుస్తూ ప్రపంచానికి పెద్ద మనిషిలా కనిపించే మాధవ్‌లాంటి మగవాడే నిజమైన శాడిస్ట్. అతి ప్రమాదకరమైన మనిషి. అలాంటి వాళ్లకంటే కోటిగాడు కోటిరెట్లు నయం.

మనసు మూగగా రోదిస్తాంటే తలుపులు వేసేశాను...

*